జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం 4 నవంబర్ 2026
పేజీలు : 8

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన..

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు




7

మురుసు తుపాను దెబ్బకు
అన్నదాత
విలవిల

ఆగని వర్షం.. ఆగని
రైతు కన్నీరు..
మురుసు తుఫాన్‌తో
అన్నదాత కంట
కన్నీరు...!
కోతకు వచ్చిన వరి
నీటిపాలు..
నల్లబారుతున్న పత్తి..
ప్రమాదంలో మిర్చి
పంట...



8



గేదెల కొనుగోళ్లలో భారీ
గోల్ మాల్

మహిళా డెయిరీ పథకానికి దళారుల గ్రహణం

అధికారుల కనుసన్నల్లోనే అక్రమాలా..?

బోనకల్, నవంబర్ 3 (ప్రజా జ్యోతి)

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేయాలనే ఉన్నత లక్ష్యంతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిర మహిళా డెయిరీ పథకానికి దళారుల గ్రహణం - మిగతా9లో

- కొనుగోలు కేంద్రం మార్పు.. కమీషన్ల ఆరోపణలు
- వెలుగు సిసి అన్ని తానై నడిపించినట్లు ఆరోపణలు
- కొనుగోలు కేంద్రాన్ని మార్చిన వారెవరు.?
- మధ్యవర్తులకు అండగా నిలిచేది ఎవరు.?
- పశువైద్యాధికారి రాకముందే పచ్చజెండా ఊపింది ఎవరు.?
- కలెక్టర్ ప్రజావాణిలో బాధితుల ఫిర్యాదు
- కలెక్టర్ ఆగ్రహం.. విచారణకు ఆదేశం.. బాధ్యులపై సస్పెన్షన్ వేటు!
- లబ్ధిదారులకు నాణ్యమైన గేదెలు అందేలా చూడాలి
- ప్రజావాణిలో కలెక్టర్ ను కోరిన మహిళలు

ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేస్తాం

సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ రావు

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి ఆశా వర్కర్లల సమస్యలు పరిష్కరించాలని రూ.18వేలు ఫిక్స్ వేతనం,పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించి. ఇతర సమస్యలు పరిష్కరించాలని లేని ఎడల 2026 డిసెంబర్ 15 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నామని సీఐటీయూ కార్మిక సంఘం జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ తెలియజేస్తూ సమ్మె నోటీస్ బనిగండ్లపాడు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ కి మంగళ వారం సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అశా వర్కర్స్ 28 వేల మంది గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు ప్రజలకు ఆశాలు సేవలందిస్తున్నారు. గర్భిణీలు ఆసుపత్రిలో డెలివరీ అయ్యే విధంగా చూస్తూ తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తూ దీంతోపాటు సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు దీర్ఘకాలిక వ్యాధులను అరికడుతున్నారన్నారు.సబ్ సెంటర్ డ్యూటీలు, ఏఎన్సీ, పిఎన్సి, టార్గెట్స్, ఎన్సిడీ అవైన్ సర్వే, స్ఫూటమ్ డబ్బాలను మోయడం, ఎగ్జామ్ డ్యూటీలు, డ్రై డే, ఫ్రైడే బెడ్రన్, పల్స్ పోలియో తదితర అనేక పనులు ఉదయం నుండి రాత్రి వరకు చేస్తున్నారాన్నరు .ఇంత శ్రమ చేస్తున్న ఆశాలకు వేటికీ రాష్ట్రంలో ఫిక్స్ డ్ వేతనం అమలు చేయటం సిగ్గుచేటని. కేవలం రూ. 9,900/-లు మాత్రమే పారితోషికాలు చెల్లించి శ్రమదోపిడి చేస్తున్నారని విమర్శించారు. పని భారం పెరిగి వచ్చే పారితోషిణాలు సరిపోక ఆశాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశాలు సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా అక్టోబర్ 9న హైదరాబాద్ కోరి కమీషనర్ ఆఫీస్ ముందు జరిగిన ధర్నా సందర్భంగా గత ప్రభుత్వం ఆనాటి ఉన్నతాధికారులు నాయకులతో చర్చలు జరిపారు. అశాల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ తో కూడిన కమిటీని వేస్తామని, ఈ కమిటీ అశాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన అసెంబ్లీ



ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆశాలకు వేతనాలు పెంచుతాదుని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు అశాలు చేస్తున్న పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని మేము అధికారంలోకి వస్తే ఆశలు అడుగుతున్న డిమాండ్స్ అన్నింటినీ పరిష్కారం చేస్తామని హామీనిచ్చారన్నారు ఆశాలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్రంలో ఆశాలు అనేక పోరాటాలు చేశారు. హైదరాబాద్ కోరి కమీషనర్ ఆఫీస్ వద్ద చేసిన పోరాటాల సందర్భంగా 2024 ఫిబ్రవరి 9 జూలై 30న డిసెంబర్ 10న రాష్ట్ర ఉన్నతాధికారులు ఆశాలకు చూ.50 లక్షల ఇన్సూరెన్స్, రూ.50,000/- మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలపులు, టార్గెట్స్, స్ఫూటన్ డబ్బాలు మోయడం రద్దు, ప్రమోషన్స్ సౌకర్యం కల్పిస్తామని, రూ.18వేలు ఫిక్స్ వేతనం కోసం ఫైల్ ప్రాసెస్లో ఉందని చెప్పారు. కానీ, ఇప్పటివరకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదని,అందుకని పారిశ్రామిక వివాదాల చట్టం- 1947లోని సెక్షన్- 22, సబ్ సెక్షన్ (1)ని అనుసరించి ఈ సమ్మె నోటీస్ ఇస్తున్నామని డిసెంబర్ 15 లోపు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంద్రు సుధా రాణి, ధనలక్ష్మి,వేల్పుల రాణి, జగన్నాధం. సుజాత,కోట రోజారాధ, విజయలక్ష్మి, రమణ, మలకారపు. పుల్లమ్మ,నాగమణి తదితర ఆశాలు వర్కర్స్ పాల్గొన్నారు.

సీతారామ కాలువ మూకొద్దు.. భూసేకరణ నిలిపివేయాలి

పంట పొలాలను కోల్పోతాం.. లాభాల కంటే నష్టాలే ఎక్కువ

నాలుగు గ్రామాల రైతుల ఏకగ్రీవ తీర్మానం.. తహసీల్దార్‌కు వినతి

రఘునాథపాలెం: ప్రజాజ్యోతి సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా ప్రతిపాదించిన నిర్మాణం తమకు వద్దంటూ రఘునాథ పాలెం మండలంలోని నాలుగు గ్రామాల రైతులు ఏకగ్రీవంగా తీర్మానించారు. మంగళవారం మంచుకొండ, చిమ్మపూడి, కోయచలక, రేగులచలక రెవెన్యూ గ్రామాలకు చెందిన భూములు కోల్పోతున్న రైతులు సమావేశమై కాలువ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేశారు. అనంతరం తీర్మాన ప్రతులను తహసీల్దార్ ఎస్. శ్వేతకు కార్యాలయంలో అందజేశారు. ఈ నేపథ్యంలో రైతులు మాట్లాడుతూ.. తరతరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న సారవంతమైన భూములను కాలువ నిర్మాణం కోసం కోల్పోతే తమ కుటుంబాల జీవనాధారం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న తమ భూములను సేకరిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి



వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు కాలువ నిర్మాణ ప్రతిపాదనను పునఃపరిశీలించి భూసేకరణ ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తమ అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని రైతులు స్పష్టం చేశారు.

ఈనెల 5న కందుకూరులోసింధు హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



వేంసూర్ నవంబర్ 3 ప్రజా జ్యోతి మండలంలో కందుకూరు గ్రామంలో మెగా వైద్య శిబిరాన్ని సింధు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నారు ఈ రోజుల్లో వైద్యం చాలా ఖరీదైనదిగా ఉంది గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో పేదరికంలో ఉన్నవాళ్లు వైద్యం కోసం చాలా ఖర్చు చేయాల్సిన అవసరం వస్తుంది దీన్ని ఆలోచన చేసి హేటిరో సంస్థ చైర్మన్ మరియు రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో కందుకూరులో ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయుచున్న ఉచిత వైద్యం శిబిరాన్ని వినియోగించు కోవాలని ఆ సంస్థ యాజమాన్యం తెలిపారు నవంబర్ 5న జరిగే వైద్య శిబిరంలో గుండెకు సంబంధించిన డాక్టర్లు మధుమేహ డాక్టర్లు క్యాన్సర్ డాక్టర్లు ఎండి,ఎంఎస్ మొదలైన వారు అందుబాటులో ఉంటారని తెలిపారు ఈ వైద్య శిబిరాన్ని చుట్టుపక్కల ప్రాంతాలు ఉన్న గ్రామాలు అందరు వినియోగించుకోవాలని మరి ముఖ్యంగా భరణిపాడు కందుకూరు వెంకటాపురం దుద్దెపూడి ఇంకా మండలంలో అన్ని గ్రామాల ప్రజలు పూర్తిగా వినియెగిం చుకొని ప్రజలందరూ ఆరోగ్యంగా సురక్షితంగా సంతోషంగా ఉండాలని ఆ సంస్థ చైర్మన్ బండి పార్థసారధి రెడ్డి తెలిపారు

పట్టభద్రుల ఓటరు నమోదులో అర్హులందరూ భాగస్వాములు కావాలి

కొండా గోపి చింతకాని మండల బీజేపీ అధ్యక్షులు



చింతకాని నవంబర్ 03ప్రజాజ్యోతి : వరంగల్ – నల్గొండ – ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ స్థానానికి జరగనున్న ఎన్నికల నేపథ్యంలో,అర్హులైన పట్టభద్రు లందరూ పెద్దఎత్తున ముందుకు వచ్చి ఓటరు నమోదు (ఎన్రోల్మెంట్) చేసుకోవాలని చింతకాని మండల బీజేపీ అధ్యక్షులు కొండా గోపీ గారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత, నిరుద్యోగులు మరియు పట్టభద్రుల సమస్యలపై నిజమైన పోరాటం చేసే నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ఎమ్మెల్సీ ఎన్నికలు అత్యంత కీలకమైనవని తెలిపారు. గతంలో ఓటు ఉన్నప్పటికీ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాలని గుర్తుచేశారు. చింతకాని మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన గ్రాడ్యుయేట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బీజేపీ శ్రేణులు కూడా ఓటరు నమోదు కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొని అర్హులకు సహాయం చేయాలని కోరారు.

పట్టభద్రులారా..

ఓటు హక్కును నిర్లక్ష్యం చేయొద్దు

కారేపల్లి, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవాలని మండల మాజీ సీనియర్ జర్నలిస్టు అజ్మీరా వీరన్న పిలుపునిచ్చారు.

బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇండ్లకు మరమ్మత్తులు చేయండి

జనరల్ మేనేజర్ కి వినతి పత్రాన్ని అందించిన ఆయనంపూడి,గొర్లమారి

సత్తుపల్లి నవంబర్03(ప్రజా జ్యోతి) సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,సహాయ సహకారాలతో కొత్తూరు గ్రామాన్ని ఇంకా అభివృద్ధి పదంలో నడిపించేందుకు, సింగరేణి బ్లాస్టింగ్ వలన దెబ్బతిన్న ఇండ్లకు మరమ్మత్తులు చేపించలేని స్థితిలో యజమానులు ఉండగా, సమస్య లు తెలుసుకున్న పాలకవర్గ సభ్యులు సర్పంచ్ అయినంపూడి సత్యనారాయణ,ఉపసర్పంచ్ గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి కొత్తూరు సమస్యలను వినితపత్రంగా మంగళవారం సింగరేణి జి.ఎం వెంకటాచారి ను కలిసి, వినతి పత్రాన్ని అందించారు. బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్నఇండ్లకు మరమ్మత్తులు చేపించాలని, కొన్ని ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయినాయి కాబట్టి,వారికి న్యాయం చేసే విధంగా సింగరేణి తరపున చర్యలు తీసుకోవాలని, ఎన్టీఆర్ కాలనీ టర్నింగ్ నుంచి కొత్తూరు గ్రామంలోని మొదటి టర్నింగ్ వరకు డబల్ రోడ్డు నిర్మించాలని, కొత్తూరులో ఎదుర్కొంటున్న రహదారి అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చి, డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి



పత్రాన్ని అందజేశారు. సమస్యలు త్వరలో పరిష్కరిస్తానని, వారికి సానుకూలంగా స్పందించారు

కొత్తూరు పోస్ట్ టర్నింగ్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయండి

ఆర్టీసీ డి.ఎంకి వినతి పత్రం అందించిన అయినంపూడి, గొర్లమారి



సత్తుపల్లి నవంబర్03(ప్రజా జ్యోతి) సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు, కొత్తూరు గ్రామ ప్రజల సౌకర్యార్థం కోసం సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి ఆర్టీసీ డి.ఎం సత్యనారాయణకు, కొత్తూరు లో నూతనంగా నిర్మించిన సింగరేణి సంస్థ విజయవాడ రహదారి డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేసిన నేపథ్యంలో పోస్ట్ టర్నింగ్ వద్ద ఆర్టీసీ బస్సులు రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విధంగా రిక్వెస్ట్ స్టాప్,ఫస్ట్ స్టాప్ ఏర్పాటు చేయడం పట్ల కొత్తూరు గ్రామ ప్రజలకు కొంత మేరకు సమయం ఆదావుతుందని వివరించారు. ఈ విధంగా వినతి పత్రం ఇవ్వటం వల్ల డిఎం పై అధికారులకు పంపించి, త్వరలో న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. కొత్తూరు గ్రామ ప్రజల కోసం ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేయండి అని ఆయనకు మరీ,మరీ విన్నవించుకున్నారు.

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు పట్ల నిర్లక్ష్యం చేయొద్దు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదుచేసుకోవాలి : అజ్మీరా వీరన్న.

కారేపల్లి, నవంబరు 3, ప్రజా జ్యోతి: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని తెలిసినా, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు దరఖాస్తు చాలామంది చేసుకోవడం లేదని మండల మాజీ జర్నలిస్టు అజ్మీరా వీరన్న అన్నారు. మంగళవారం ఆయన సింగరేణి మండల కేంద్రంలో మాట్లాడుతూ మండల పరిధిలో డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ, ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ముందుకు రావడం లేదని ఆయన పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యలను అర్థం చేసుకుని, వారి గొంతుకను శాసనమండలిలో వినిపించే మంచి నాయకుడిని



ఎన్నుకునే అవకాశం పట్టభద్రుల చేతుల్లోనే ఉందన్నారు. ఓటు నమోదు చేసుకోకుండా ఎన్నికల సమయంలో నాయకులను ప్రశ్నించడం వల్ల ప్రయోజనం ఉండదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ముందుగా తమ ఓటు హక్కును పొందాలని సూచించారు. విద్యావంతులు రాజకీయ వ్యవస్థలో చురుకైన పాత్ర పోషించినప్పుడే సమర్థవంతమైన నాయకత్వం వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు . మండలంలోని డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు, ఇతర పట్టభద్రులు నిర్లక్ష్యం వీడి ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

పోట్ల రామ న ర్సయ్య ఆశయ స్ఫూర్తితో ఉద్యమిద్దాం.

సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ అన్న

కారేపల్లి, నవంబర్ 3, ప్రజా జ్యోతి: సింగరేణి మండలం శాంతినగర్ గ్రామంలో సోమవారం రాత్రి పోట్ల రామ నరసయ్య 50వ వర్ధంతి సభ భూక్య శివ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అశోక్ హాజరైనారు. ఈ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, దేశ విముక్తి కోసం సాగిన విప్లవోద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రజలంతా సంఘటితమై ఉద్యమించాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ అన్న పిలుపునిచ్చారు. దోపిడి, పీడన లేని నూతన సమాజం కోసం అమరవీరులు చూపిన పోరాట మార్గంలో పీడిత, తాడిత ప్రజానీకం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ పోట్ల రామ నరసయ్య పీడిత ప్రజల కోసం ప్రజా ఉద్యమాల కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించారని కొనియాడారు. గోదావరి లోయ ప్రాంతంలో భూస్వాములకు వ్యతిరేకంగా,పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారని, తునికాకు పోరాటాలు, వడ్డీ, నాగులకు, ఖండనాములకు, అటవీ శాఖ దౌర్జన్యాల దాడులకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్వహించాడని అన్నారు.. సిపిఐ (ఎం-ఎల్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి



గోదావరి లోయ పరివాహ ప్రాంతంలో లక్షలాది ఎకరాల పోడుభూములు ఆదివాసి, గిరిజన పేదలకు పంచిన చరిత్ర విప్లవకారులది. ఆనాటి కాంగ్రెస్ వెంగళరావు ప్రభుత్వం నిరాయుదులుగా ఉన్న పోట్ల రామ నరసయ్య మరో ముగ్గురిని హైదరాబాదులో పట్టుకొని చిలకలగుట్ట అడవిలో కాల్చి చంపారు. అనేక మందిని విప్లవకారులని బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వంది. ప్రజల కోసం ప్రజల హక్కుల కోసం అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించిన చరిత్ర విప్లవకార్లది దోపిడి పిడనలేని సమాజం కోసం పోరాడుతూ అమరులైనారు. గోదావరి లోయ ప్రాంతంలో దున్నేవాడికి భూమి కావాలని పోరాడే వాడిదే ఎర్రజెండా అని రైతు కూలీల పక్షాన పీడిత ప్రజల పక్షాన నిలబడ్డ పార్టీ అన్నల పార్టీ అన్నారు. ఓపెన్ కాస్ట్ పనుల మూలంగా శాంతినగర్ టేకులగూడెం తదితర గిరిజన గ్రామాల సాగు చేస్తున్న భూములు వందలాది ఎకరాలు కోల్పోయారు ఆ గిరిజన పేద రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడాలని పిలుపునిచ్చారు.

విదేశీ, స్వదేశీ కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలకుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప నాయకులు చంద్రయ్య. బాలకృష్ణ. వెంకన్న. హరిబాబు. రాంబాబు. రాధా. గురువమ్మ. రాజు. బచ్చల కృష్ణ. రవి. మేస్త్రి వెంకన్న. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఈపీ ఆపరేటర్ల పదోన్నతికి సింగరేణి శ్రీకారం

163 ఏ గ్రేడ్ పోస్టుల భర్తీకి సర్కులర్ జారీ.. ఐ.ఎన్.టి.యు.సి కృషితోనే సంస్థ కీలక నిర్ణయం

అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు సూచన



సత్తుపల్లి నవంబర్03(ప్రజా జ్యోతి) సింగరేణి సంస్థ కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా పరిధిలోని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల ప్రాంతంలో 163 ఏ గ్రేడ్ ఎర్త్ మూవింగ్ పరికరాల ఆపరేటర్ పోస్టుల భర్తీకి యాజమాన్యం సర్కులర్ జారీ చేసింది. బీ గ్రేడ్ నుంచి ఏ గ్రేడ్‌కు పదోన్నతి పొందేందుకు అర్హత కలిగిన ఉద్యోగులకు ఈ నిర్ణయం ప్రయోజనం చేకూర్చనుంది. ఐఎన్‌టీయూసీ నాయకత్వం నిరంతర కృషి, యాజమాన్యానికి పలుమార్లు చేసిన విజ్ఞప్తుల ఫలితంగానే నియామక ప్రక్రియకు మార్గం సుగమమైందని, సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు అక్టోబరు 30న సంబంధిత ఉత్తర్వుల సంఖ్య సీఆర్‌పీ/పీఈఆర్/ పీఎం/4193/2145తో యాజమాన్యం సర్కులర్ విడుదల చేసిందని వెల్లడించారు. సత్తుపల్లి ఏరియా పరిధిలో బీ గ్రేడ్ నుంచి ఏ గ్రేడ్‌కు పదోన్నతి పొందేందుకు అర్హత ఉన్న ఎర్త్ మూవింగ్ పరికరాల ఆపరేటర్లు సంబంధిత అధికారుల ద్వారా నిర్ణీత విధానంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ జనక్ ప్రసాద్ సూచనల మేరకు ఈ సమస్య పరిష్కారానికి సంఘం ప్రత్యేక చొరవ చూపిందని కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక జనరల్ మేనేజర్ వెంకటాచారి, పారిశ్రామిక సంబంధాలు, సిబ్బంది నిర్వహణ విభాగం జనరల్ మేనేజర్ జి. వెంకట కిరణ్ కుమార్, ప్రాజెక్టులు, ప్రణాళికల డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు తదితర ఉన్నతాధికారులను కలిసి పలుమార్లు వినతిపత్రాలు అందజేసినట్లు వివరించారు. సంఘం చేసిన ప్రయత్నాలు ఫలించి పోస్టుల భర్తీకి సర్కులర్ విడుదల కావడం హర్షణీయమన్నారు.

మూడేళ్ల సర్వీసు తప్పనిసరి

తవ్వకాల విభాగం బీ కేడర్‌లో సెప్టెంబర్,01,26 నాటికి మూడేళ్ల సర్వీసు పూర్తి చేసినవారితో పాటు,మార్చి 1,2027 నాటికి మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకునే వారు కూడా ఈ పోస్టులకు అర్హులని సర్కులర్‌లో పేర్కొన్నట్లు కోటేశ్వరరావు తెలిపారు. అర్హత కలిగిన ఉద్యోగులు ఈ అవకాశాన్ని జారవిడుచుకోకుండా సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు. ఉద్యోగుల పదోన్నతులు, హక్కుల సాధన కోసం ఐఎన్‌టీయూసీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ విధంగా కృషి చేయడం పట్ల ,సింగరేణి సిబ్బంది, యూనియన్ నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు పై విస్తృత ప్రచారం చేయండి



నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రజా జ్యోతి : ఎమ్మెల్సీ ఓటు నమోదు పై విస్తృతం గా ప్రచారం చేయాలని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకురాలు పసుపు లేటి శ్రీలత సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు... గ్రాడ్యూయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు ను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఫాం-18 ద్వారా 2023 నవంబర్ నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన డిప్లోమా పూర్తి చేసిన వారు ఓటరు గా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 6 వరకు అవకాశం ఉందని తెలిపారు. కావునా అర్హత కలిగిన వారు ఓటరు గా నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమరెడ్డి ని గెలిపించేందుకు లి ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తేనే మండలి లో యువత, నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటుతోనే కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించేలా ఓటు వేయాలని కోరారు. ముఖ్యంగా ఓటరు నమోదు కార్యక్రమం ను విజయవంతంగా నిర్వహించేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు

విద్యార్థుల హాజరు శాతం నూరు శాతం ఉండాలి

బడికి వచ్చే వరకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి.



నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రజా జ్యోతి : పాఠశాలలో విద్యార్థుల హాజరు నూరు శాతం పెంచాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్య ప్రగతి ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....పాఠశాలలో ప్రతీ విద్యార్థి హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. బడికి రానీ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్ లో భాగంగా ఉపాధ్యాయులు మారిన బోధన, ను అందించాలని సూచించారు. ఈ-వ్యర్థాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం మెనూ లో ఎలాంటి మార్పు ఉండకూడదని అన్నారు. నిర్లక్ష్యం చేసే వారి పై తగిన చర్యలు తీసుకుంటమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో ఆస్తి నష్టం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

బోనకల్, నవంబర్ 3 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆస్తి నష్టం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు బోనకల్ ఎస్సై మాచినేని రవి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గాదె కృష్ణారెడ్డి తన వ్యవసాయ భూమిలో అదే గ్రామానికి చెందిన తెర్ల రఘుపతి అనే వ్యక్తి అక్రమంగా ప్రవేశించి, ఎటువంటి అనుమతి లేకుండా ట్రాక్టర్‌తో సుమారు 20 కుంటల భూమిని దున్ని, కొత్త పైప్‌లైన్‌ను వేసి తన వ్యవసాయ భూమిని ఆక్రమించుకొని, తన ఆస్తికి నష్టం కలిగించినట్లు బోనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటన పై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు పై బోనకల్ కేసు నమోదు చేసి నట్లు బోనకల్ ఎస్సై మాచినేని రవి తెలిపారు.

యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడును కలిసిన అంజని

నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రజా జ్యోతి:



యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ ను రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని మర్యాదపూర్వ కంగా కలిశారు. మంగళవారం ఢిల్లీలో కలిసి ఆయన ను సన్మానించారు. రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ చేస్తున్న కార్యక్రమాల పై వివరించారు. అదే విధంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల పై యువజన కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం చేస్తున్నట్లు వివరించారు. పార్టీ బలోపేతం కోసం యూత్ కాంగ్రెస్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన అభినందించారు

రేపు పశువుల సంతకు బహిరంగ వేలం పాట.

ఈవో కె. వేణుగోపాలచార్యులు.



కారేపల్లి, నవంబర్ 3, ప్రజాజ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో గల సంత వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రతి ఆదివారం నిర్వహించి పశువుల సంత వేలంపాటను ఒక సంవత్సరం కాలం పాటు నడుపుకోనుటకు దేవాదాయ శాఖ అనుమతితో ఈవో కె.వేణుగోపాల చార్యులు ప్రకటించారు. రేపు అనగా గురువారం సంతలోగల కళ్యాణమండపంలో వేలం పాట నిర్వహించబడనని ఇట్టి వెలంపాటలో పాల్గొనదలిచిన వారు 50వేల రూపాయలు డిడి తీసి ముందుగా చెల్లించి పాటలో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ వేలం పాటలు దేవాదాయ శాఖ నియమ నిబంధన ప్రకారం నిర్వహించబడతాయి పాట దారులు నవంబర్ నెల ఐదో తారీకు 2026 నుంచి నవంబర్ నెల నాలుగో తారీఖు 2027 వరకు సంత నిర్వహణ హక్కుల పొందుతారని ఆయన పేర్కొన్నారు.

ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి

సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్

రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం 5 లక్షలు చెల్లించాలి

ఉద్యోగులకు కల్పించిన రెండు డిఏలు ఆశాలకు వర్తింపజేయాలి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ వేముల స్రవంతికి వినతి పత్రం అందజేసిన ఆశాలు



బోనకల్, నవంబర్ 3(ప్రజా జ్యోతి): ఏఎన్ఎం జిఎన్ఎమ్ ట్రైనింగ్ చేసిన ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని సిఐటియు మండల కన్వీనర్ గుగులోత్ నరేష్ డిమాండ్ చేశారు. స్థానిక మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వేముల స్రవంతి కి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్ మాట్లాడుతూ... రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి పారితోషకాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలని , ఆశలకు 18 వేల ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని, పిఎఫ్ ఈసీఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని, 50 లక్షల ఇన్సూరెన్స్ 50000 రూపాయలు మట్టి ఖర్చులు వెంటనే నిర్ణయించాలని, రెండో పి ఆర్ సి లో ఆశా వర్కర్లకు 30000 రూపాయలు కనీస వేతనం నిర్ణయించాలని ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన రెండు డిఏలు ఆశాలకు వర్తింపజేయాలని, ప్రతి ఆదివారం పండగలకు సంవత్సరానికి 20 రోజుల క్యాజువల్ ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలని, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ సిఐటియు డివిజన్ కార్యదర్శి రమణ సరోజిని, ఆశా వర్కర్ యూనియన్ నాయకులు కుక్కల కోటేశ్వరి, మరీదు లీలా కుమారి, గంగదేవుల లక్ష్మి, నంచర్ల దుర్గ, కొంగర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ముదిగొండ ప్రజలకు ఎస్ హెచ్ ఓ,సీఐ మురళి సూచనలు



ముదిగొండ నవంబర్ 3(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ రెడ్, ఆరెంజ్,ఎల్లో అలర్ట్లు జారీ చేసిన నేపథ్యంలో ముదిగొండ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముదిగొండ ఎస్హెచ్ఓ, సీఐ మురళి సూచించారు.భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని కోరారు.ముఖ్యంగా వర్షాల సమయంలో వాగులు, వంకలు, చెరువులు, కాలువలు పొంగిపొర్లే ప్రాంతాలకు వెళ్లకూడదని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిలిచిన రహదారులపై ప్రయాణాలు చేయవద్దని తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరారు.విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, చెట్ల కింద నిలబడకూడదని సూచించారు. వర్షాల సమయంలో పిల్లలు, వృద్ధుల విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని అని అన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాల, ఖమ్మం నందు పారామెడికల్ కోర్సుల ప్రవేశ గడువు పొడిగింపు

వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శంకర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ప్రభుత్వ వైద్య కళాశాల, ఖమ్మం నందు డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నీషియన్,డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్సుల్లో (2 సంవత్సరాల వ్యవధి) ప్రవేశాలకు సంబంధించి గడువును నవంబర్ 13 వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రెండు కోర్సుల్లోనూ చెరో 30 సీట్ల చొప్పున (మొత్తం 60 సీట్లు) అందుబాటులో ఉన్నాయని, అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నీషియన్,డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్సుల్లో 30 చొప్పున మొత్తం 60 సీట్లు ఉన్నట్లు, కోర్సు వ్యవధి 2 సంవత్సరాలని తెలిపారు.అర్హులైన విద్యార్థులలో మొదట బైపిసి విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇస్తారని, ఆ తర్వాత ఎంపిసి, ఇతర అర్హత కలిగిన విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ప్రిన్సిపాల్ అన్నారు.ముందుగా https://www.tgpmd.telangana.gov.in వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ దరఖాస్తు ఫారమ్ను ప్రింట్ తీసి, అవసరమైన అన్ని ధ్రువపత్రాల (సర్టిఫికెట్ల) నకళ్లను జతచేసి 'ప్రభుత్వ వైద్య కళాశాల, ఖమ్మం' కార్యాలయంలో నేరుగా సమర్పించాలని అన్నారు.దరఖాస్తుల సమర్పణకు పూర్వం అక్టోబర్ 31, 2026 చివరి తేదీగా నిర్ణయించగా,విద్యార్థుల సౌకర్యార్థం ఆ గడువును 13 నవంబర్ 2026 సాయంత్రం 5:00 గంటల వరకు పొడిగించినట్లు తెలిపారు.అర్హత కలిగిన ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అన్నప్రాసన వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..



నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రజా జ్యోతి: పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలడుగు అప్పారావు – విజయ మనవరాలి అన్నప్రాసన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని,చిన్నారి ఆర్నా ను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, రాయిగూడెం సర్పంచ్ బోయిన వేణు, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు, జేర్రిపోతుల సత్యనారాయణ, ఇరగదిండ్ల నాగరాజు, కడియాల నరేష్, తదితరులు పాల్గొన్నారు..

మత్తుపదార్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు



ముదిగొండ నవంబర్ 3(ప్రజా జ్యోతి) ముదిగొండ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు "పొగాకు మరియు మత్తు పదార్థాలు వలన కలిగే అనర్థాలు " పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ యుక్త వయసులో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా జాగ్రత్తగా ఉండాలని, క్రమశిక్షణ,సత్ప్రవర్తనతో జీవితంలో ఎదిగి తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఏ .అరుణా దేవి డా. సోహైల్,మానసిక వైద్య నిపుణులు, జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు, నషా ముక్త్ భారత్ కోఆర్డినేటర్, టి.ఉష లెక్చరర్స్, పీహెచ్ సి వైద్యాధికారి డా.జె. నాగేంద్ర ప్రసాద్, సి హెచ్ ఓ మధుసూదన్,ఏఎన్ఎం వసంత, మరియు ఆశాలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ బీ ఐ టీ లో “ఆరంభ్” స్వాగత వేడుకలు





ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి తమ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులను ఆహ్వానిస్తూ “ఆరంభ్” ఫ్రెషర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించామని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో కళాశాల దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలో క్రమశిక్షణ, పట్టుదల, నైపుణ్యాభివృద్ధి మరియు సృజనాత్మక ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విద్యార్థులు కేవలం అకడమిక్ విద్యకే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానం,కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మరియు ఉద్యోగ అవకాశాలకు అవసర మైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా ధాత్రి తెలిపారు. కళాశాలలో అందుబాటులో ఉన్న వివిధ శిక్షణా కార్యక్రమాలు, సాంకేతిక వేదికలు మరియు ప్లేస్‌మెంట్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల వైస్ చైర్మన్ కే.శ్రీ చైతన్య సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ ర్యాగింగ్ రహిత కళాశాల గా తమకు ఉన్న పేరును నిలబెడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు తాము నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు మరియు వినోద కార్యక్రమాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికి, కళాశాల వాతావరణానికి అలవాటు పడేందుకు సహకరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్, గంధం శ్రీనివాస్ రావు,ఏ.వి.వి.శివ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పీఎం కుసుమ్ పథకం కింద మరో 2 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ గ్రిడ్‌కు అనుసంధానం





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి పీఎం కుసుమ్ పథకం కింద ఖమ్మం సర్కిల్ పరిధిలోని తీర్దాల 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో, మంగళ గూడెం లో శ్రీ కిలారు రాజశేఖర్‌కు చెందిన 2 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్‌ను మంగళవారం విజయవంతంగా గ్రిడ్‌కు అనుసం ధానం (సింక్రనైజేషన్) చేసినట్లు ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ, పీఎం కుసుమ్ పథకం ద్వారా సౌరశక్తిని వినియోగించుకోవడంతో పాటు పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.వర్షాభావ పరిస్థితులలో, సరిపడా విద్యుత్ ఉత్పత్తి లేని క్లిష్ట పరిస్థితులలో, కొత్త ఉత్పత్తి కేంద్రం అందుబాటులోకి రావడం, సౌలభ్యంగా ఉందని తెలిపారు.సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా సంస్థకు అదనపు విద్యుత్ లభ్యత పెరిగి, స్థానికంగా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కానుందని పేర్కొన్నారు.స్థానికంగా విద్యుత్ ఉత్పత్తి చేయడం వల్ల ఆ మేరకు లైన్ల పై పెట్టుబడి తగ్గడమే కాకుండా సరఫరా నష్టాలు కూడా ఉండవు. మరియు ప్రాంత ప్రజలకు సమస్యలు కూడా ఉండవు. అలాగే రైతులకు 25 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం లభించనుందని తెలిపారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పీఎం కుసుమ్ పథకం కింద 55 సౌర విద్యుత్ ప్లాంట్ల ద్వారా 93.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రణాళిక రూపొందించగా, ఇప్పటికే 8 ప్లాంట్లు,13 మెగావాట్లు మరియు ఇందిరా మహిళ శక్తి ,స్వయం సహాయక బృందాల ద్వారా ఒక (1) మెగా వాట్స్ ప్లాంటు గ్రిడ్‌కు అనుసంధానం చేయబడ్డాయని, మిగిలిన ప్లాంట్ల పనులు పురోగతిలో ఉన్నాయని, నెల రోజుల్లో మరో 10 ప్లాంట్లు, మిగిలిన మొత్తం,ఈ సంవత్సరం మార్చి 31వ తేదీలోపు అందులో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్లు శ్రీ కిరణ్ చక్రవర్తి,నాగేశ్వరరావు,వెంకటేశ్వర్లు,కిరణ్ కుమార్ మరియు స్టాఫ్ పాల్గొన్నారు.పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహిస్తూ, సుస్థిర విద్యుత్ ఉత్పత్తి దిశగా టీజీఎన్‌పీడీసీఎల్ ముందుకు సాగుతోందని ఎస్ఈ పేర్కొన్నారు.

ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి(డిపిఓ) ను మర్యాదపూర్వకంగా కలిసిన పెగళ్ళపాడు సర్పంచ్ కాకర్లమూడి అనిల్



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి ప్రజా ప్రభుత్వంలో గౌరవ ఉపముఖ్య మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క అడుగుజాడల్లో నడుస్తూ ఆయన మార్గ నిర్దేశికత్వంలో గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సర్పంచ్ కాకర్లమూడి అనిల్ ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ)వినోద్ కుమార్ నుమంగళవారంమర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు వివరించారు అభివృద్ధి కార్యక్రమాల్లో పంచాయతీలకు సహాయ సహకారలను అందించాలని గ్రామపంచాయతీలను ఆదర్శవంతమైన తీర్చిదిద్దాలని గ్రామపంచాయతీ లో ఉన్న పలు సమస్యలను డి పి ఓ దృష్టికి తీసుకెళ్లగా తమ సమస్యలకు సానుకూలంగా స్పందించినందుకు జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్ కి అనిల్ కుమార్ దెందుకూరు సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

ఖమ్మం జిల్లా కోర్టు కు హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి డిసెంబర్ 2021 లో జరిగిన ఖమ్మం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన రాయల నాగేశ్వరరావు ఖండించారు.దీంతో ఆనాటి ప్రభుత్వం ఆయన తో పాటు పలువురిపై కేసు నమోదు చేసింది.ఆ కేసు కోసం మంగళవారం ఖమ్మం జిల్లా కోర్టు కు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హాజరైనారు. ఈ కార్యక్రమంలో మిక్కిలినేని నరేంద్ర,ఐయినాల నరసింహారావు,బచ్చలకూరి నాగరాజు, పల్లిపాటి కృష్ణ,అజ్గర్,మట్టా రవీందర్ రెడ్డి,పురుషోత్తం, తుపాకుల వెంకన్న హాజరైనారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం





తిరుమలాయపాలెం,ప్రజా జ్యోతి నవంబర్ 3: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఆయన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు లబ్ధిదారులకు సంక్షేమ పథకాల మంజూరు పత్రాలు, చెక్కులు పంపిణీ చేశారు. దమ్మాయిగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన 187 మంది లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే అర్హులైన పలువురు మహిళలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం తెట్టెలపాడు--బీరోలు రహదారి నుంచి ఏలువారిగూడెం వరకు రూ. 2.59 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ఏలువారిగూడెంలో ఎన్. ఉప్పలయ్య--మంగమ్మ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. బీరోలు గ్రామంలో రూ. 48 లక్షలతో నిర్మించనున్న తాగునీటి నిల్వ ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తిరుమలాయపాలెం మండలానికి మొదటి విడతలో 810 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, ఇప్పటివరకు 700 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. మిగిలిన ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు మూడో, నాలుగో విడతల్లోనూ ఇళ్లను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 73 వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందించిందని తెలిపారు. కుల, మత, రాజకీయ భేదాలు లేకుండా అర్హులకు ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, ఆత్మ కమిటీ పాలేరు నియోజకవర్గ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొప్పుల అశోక్, సీనియర్ నాయకుడు బెల్లం శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఇందిర డెయిరీ గేదెలను పరిశీలించిన జెడిఎ

బోనకల్ , నవంబర్ 3 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో మహిళా ఇందిరా డెయిరీ గేదెలను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బోడేపూడి పురంధర్ మంగళవారం పరిశీలించారు. ఇటీవల ఆ గేదెలను కొనుగోలు చేసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆ గేదెల కొనుగోలు విషయంపై ఆరోపణలు తలెత్తడంతో వాటిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. దీంతో లబ్ధిదారులు తమ ఇష్ట పూర్తిగానే ఆ గేదెలను కొనుగోలు చేశామని ఇందులో ఎటువంటి మోసాలు జరగలేదని చెప్పినట్లు తెలిసింది.

మియాపూర్ 550 ఎకరాల ప్రభుత్వ భూములను కాపాడాలి:

వామపక్ష పార్టీల డిమాండ్

స్టాలిన్ నగర్, ముజఫర్ అహ్మద్ నగర్‌లలో సీపీఐ(ఎమ్), సీపీఐ(ఎమ్-ఎమ్) మరియు ఎంసీపీఐ(యు) నాయకుల విస్తృత పర్యటన.. మియాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 100 మరియు 101 లో ఉన్న 550 ఎకరాల అత్యంత ఖరీదైన భూమి పూర్తిగా ప్రభుత్వానిదేనని ఇటీవల దేశ అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) చారిత్రాత్మక తీర్పునిచ్చిన నేపథ్యంలో, ఈ భూములపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. భూ పరిధిలో ఉన్న పేదల నివాస ప్రాంతాలైన స్టాలిన్ నగర్, ముజఫర్ అహ్మద్ నగర్ ప్రజలను పరామర్శించేందుకు, అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకత్వం మరియు ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గం పర్యటించాయి.

మురుసు తుపాను దెబ్బకు అన్నదాత విలవిల..

నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రజా జ్యోతి : ఆరుగాలం కష్టపడి పంటలు పండించి చేతికందే సమయంలో ఆదాయం వస్తుందని ఆశించిన రైతన్నకు ప్రకృతి మరోసారి పరీక్ష పెడుతోంది. సోమవారం నుంచి జిల్లావ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. మురసు తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నీటితో నిండిపోతుండగా, కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట నీటిపాలవుతోంది. తెల్ల బంగారంగా పేరొందిన పత్తి పంట వర్షపు నీటికి తడిసి నల్లబారుతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొంది. పెట్టుబడుల కోసం అప్పులు చేసి, ఎరువులు, విత్తనాలు, కూలీల ఖర్చులు భరించి పంటను కాపాడుకుంటూ వచ్చిన రైతులకు ప్రస్తుత వర్షాలు తీరని ఆవేదన మిగులుస్తున్నాయి. కోతకు వచ్చిన వరి పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో ధాన్యం నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. వర్షాలు ఇలాగే కొనసాగితే పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా, చేతికొచ్చే ఆదాయం కూడా తగ్గిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి పంటకు వర్షాలు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. పత్తి కాయలు తడిసిపోవడంతో నల్లబారి నాణ్యత కోల్పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే పత్తి సాగు కోసం పెట్టుబడులు పెట్టిన రైతులు దిగుబడి, గిట్టుబాటు ధరపై ఆందోళన చెందుతున్నారు. మరోవైపు కోత కోసి ఆరబెట్టిన పంటలు తడవడం, పొలాల్లో నీరు నిలవడం వంటి సమస్యలు రైతులను కలవరపెడుతున్నాయి. దీంతో అన్ని పంటలకూ వర్షాలు నష్టం కలిగిస్తున్నప్పటికీ, మిర్చి పంటకు మాత్రం ఈ వర్షం కొంతవరకు మేలు చేసే అవకాశం



ఉందని భావిస్తున్నారు. అయితే, పొలాల్లో నీరు నిలిచిపోతే మిర్చి మొక్కలకు తెగుళ్లు సోకే ప్రమాదం కూడా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షపాతం, నేలలో తేమ, పంట దశను బట్టి ప్రభావం మారే అవకాశం ఉంది.

అప్పుల భారం ఒకవైపు.. ప్రకృతి వైపరీత్యాలు మరోవైపు!

ఇప్పటికే పెట్టుబడి ఖర్చులు పెరగడం, కూలీల కొరత, పంటలకు గిట్టుబాటు ధర లభించకపోవడం వంటి సమస్యలతో సతమతమవుతున్న రైతులకు అకాల వర్షాలు మరింత భారంగా మారుతున్నాయి. పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు కురవడంతో ఏడాది కష్టం వృథా అవుతుందేమోనని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు ఇలాగే కొనసాగితే వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు. నష్టాల వివరాలను నమోదు చేసి, అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని అన్నదాతలు కోరుతున్నారు. పంట చేతికొస్తే అప్పులు తీర్చుకోవచ్చని ఆశపడిన రైతుకు.. ఇప్పుడు పొలంలో నిలిచిన నీరే కనిపిస్తోంది. వర్షం ఎప్పుడు తగ్గుతుందో తెలియని పరిస్థితుల్లో, తమ కష్టం మిగులుతుందో లేదోనని అన్నదాతలు ఆందోళనతో ఆకాశం వైపు చూస్తున్నారు.

గేదెల కొనుగోళ్లలో భారీ గోల్ మాల్

-మొదటిపేజీ తరువాయి

పట్టిందా? మహిళా లబ్ధిదారులకు నాణ్యమైన పాడి గేదెలను అందించాల్సిన కొనుగోళ్ల ప్రక్రియ కమీషన్ల కాసుల వేటగా మారుతోందా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మధ్యవర్తుల జోక్యం, కొనుగోలు కేంద్రాల మార్పు, అధికారుల పర్యవేక్షణ లోపాలు, కమీషన్ల డిమాండ్లపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు పథకం అమలుతీరుపై తీవ్ర విమర్శలకు తావిస్తున్నాయి. బోనకల్ మండలంలో వెలుగుచూసిన ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ దివాకర ఆగ్రహం వ్యక్తం చేసి విచారణకు ఆదేశించడంతో అధికారుల్లో కలవరం మొదలైంది.

దళారుల కనుసన్నల్లో కొనుగోళ్లు!

బోనకల్ మండలానికి చెందిన అధికారుల బృందం గత శనివారం (31వ తేదీ) లబ్ధిదారులతో కలిసి గేదెల కొనుగోలు కోసం పశ్చిమగోదావరి జిల్లాకు బయలుదేరింది. ఈ బృందానికి కృష్ణా జిల్లా కంకిపాడుకు చెందిన ఓ మధ్యవర్తి బస్సు ఏర్పాటు చేయడం తొలుత అనుమానాలకు తావిచ్చింది. ఉన్నతాధికారులు ముందుగా పశ్చిమగోదావరి జిల్లా ఉండి పట్టణాన్ని కొనుగోలు కేంద్రంగా నిర్ణయించగా, అక్కడికి వెళ్లాల్సిన బృందాన్ని మధ్యవర్తి తాడేపల్లిగూడెం తీసుకెళ్లినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం నిర్ణయించిన ప్రాంతాన్ని కాదని ప్రైవేటు వ్యక్తి సూచించిన ప్రాంతంలో కొనుగోళ్లు చేపట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

వైద్యాధికారి రాకముందే కొనుగోళ్ల తంతు!

గేదెల ఆరోగ్య పరిస్థితి, నాణ్యతను పరిశీలించి కొనుగోలుకు అనుమతించాల్సిన పశువైద్యాధికారి ఆలస్యంగా చేరుకోవడం ఈ వ్యవహారంలో మరో కీలక పరిణామం. ఆయన వచ్చేలోపే అధికారుల బృందంలోని వెలుగు సీసీ అన్నీ తానై కొనుగోలు ప్రక్రియను నడిపించినట్లు ఆరోపణలు ఉన్నాయి. మొత్తం 25 గేదెల కొనుగోలుకు వెళ్లగా, పశు వైద్యాధికారి చేరుకునే సమయానికి 22 గేదెల కొనుగోళ్లు పూర్తయినట్లు సమాచారం. అంటే వైద్యాధికారి ప్రత్యక్ష పర్యవేక్షణ లేకుండానే మెజారిటీ కొనుగోళ్లు జరిగాయా? గేదెల నాణ్యత, ఆరోగ్య పరిస్థితిని ఎవరు నిర్ధారించారు? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాధనంతో అమలవుతున్న పథకంలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కమీషన్ల కక్కుర్తి.. లబ్ధిదారులకు నాణ్యతలేని గేదెలా.?

గేదెల కొనుగోళ్ల వ్యవహారంలో మధ్యవర్తుల సంఖ్య పెరుగుతోందని, ఒక్కొక్క గేదె కొనుగోలుపై కమీషన్ల బేరసారాలు సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారులు గేదెకు రూ.5 వేల వరకు డిమాండ్ చేస్తున్నారనే విమర్శలు కూడా తెరపైకి వచ్చాయి. మధ్యవర్తుల కమీషన్లు, ఇతర అక్రమ వసూళ్ల భారం చివరకు మహిళా లబ్ధిదారులపైనే పడుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాల్సింది పోయి, దళారుల జేబులు నింపే వ్యవస్థగా మారితే ప్రభుత్వ లక్ష్యం ఎలా నెరవేరుతుందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

కలెక్టర్ సీరియస్.. విచారణకు ఆదేశం!

ఈ వ్యవహారం సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ దివాకర దృష్టికి వెళ్లడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు కేంద్రాన్ని మార్చిన వ్యవహారంపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులను సస్పెండ్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజను ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ పశు సంవర్ధక శాఖ అధికారులు, పశువైద్యులతో జూమ్ సమావేశం నిర్వహించి కొనుగోళ్ల తీరుపై వివరాలు సేకరించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రూపొందించిన ప్రతిష్ఠాత్మక పథకంలోనే అక్రమాల ఆరోపణలు రావడం ప్రభుత్వ లక్ష్యానికి విఘాతం కలిగించే పరిణామం. కొనుగోలు కేంద్రాన్ని మార్చిన వారెవరు? మధ్యవర్తులకు అండగా నిలిచిందెవరు? వైద్యాధికారి రాకముందే కొనుగోళ్లకు పచ్చజెండా ఊపిందెవరు? కమీషన్ల ఆరోపణల్లో వాస్తవమెంత? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సి ఉంది. కేవలం విచారణతో సరిపెట్టకుండా అక్రమాలకు పాల్పడినట్లు తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు నాణ్యమైన గేదెలు అందేలా చూడాలని మహిళలు కోరుతున్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు దరఖాస్తులు అందజేత...

అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి -- కందుకూరి వెంకటనారాయణ..



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : త్వరలో జరగనున్న ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేసే ప్రక్రియలో భాగంగా సేకరించిన దరఖాస్తులను ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి గ్రామానికి సంబంధించి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కందుకూరి వెంకటనారాయణ ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో జీపీఓ నాగేంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా కందుకూరి వెంకటనారాయణ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ పట్టభద్రుల ఓటరు నమోదు దరఖాస్తుల గడువును పొడిగించిన నేపథ్యంలో ఇప్పటివరకు ఓటరుగా నమోదు చేసుకోని అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వెంటనే దరఖాస్తు చేసుకొని ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా భాగస్వామి కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన సీపీఐ నాయకులు...



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు 28వ వార్డులో సీపీఐకి గట్టి రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన మాజీ వార్డు మెంబర్ నారపొంగు యాకుబ్ తన రాజకీయ ప్రయాణానికి స్వస్తి పలుకుతూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని హస్తం గూటికి చేరారు. యాకుబ్‌తో పాటు ఆయన సోదరుడు నారపొంగు మల్సూర్ సైతం కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

దశాబ్దాల అనుబంధానికి తెర.. కాంగ్రెస్ వైపు అడుగులు!

నారపొంగు యాకుబ్ గతంలో సీపీఐ తరఫున వార్డు మెంబర్‌గా విజయం సాధించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోనూ 28వ వార్డులో సీపీఐ అభ్యర్థి గెలుపు కోసం తన కుటుంబ సభ్యులతో కలిసి కీలకంగా పనిచేశారు. దశాబ్దాలుగా సీపీఐకి అండగా నిలిచిన నారపొంగు కుటుంబం తాజాగా ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో సీపీఐ బలోపేతానికి కృషి చేసిన నాయకుడు ఇప్పుడు కాంగ్రెస్ వైపు అడుగులు వేయడం 28వ వార్డులో రాజకీయ సమీకరణాలపై ఆసక్తిని రేకెత్తిస్తోంది.

అభివృద్ధే ఆకర్షించింది.. పొంగులేటి నాయకత్వంలోనే మా ప్రయాణం!

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంపై నమ్మకంతోనే కాంగ్రెస్‌లో చేరినట్లు నారపొంగు యాకుబ్ తెలిపారు. ఏదులాపురం ప్రాంత అభివృద్ధికి మంత్రి చేస్తున్న కృషి తమను ఆకర్షించిందన్నారు. మంత్రి చొరవతో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించడంతో పాటు అర్హులకు పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు అందుతున్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారనే విశ్వాసంతో ఆ అభివృద్ధిలో తాము కూడా భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో కాంగ్రెస్‌లో చేరినట్లు వెల్లడించారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తాం!

28వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికతో వార్డులో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కొత్తగా పార్టీలో చేరిన యాకుబ్, మల్సూర్‌లకు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. మంత్రి పొంగులేటి నాయకత్వంలో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత యూనిఫామ్‌ల పంపిణీ

మండల విద్యాశాఖ అధికారి వీరస్వామి



పాలేరు ఆర్.సీ నవంబర్ 03 ప్రజా జ్యోతి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, ప్రోత్సాహక కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల కూసుమంచిలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, షూస్, సాక్సులు, ఐడీ కార్డులు, బెల్టులు మరియు యూనిఫామ్‌లను కళాశాల ప్రిన్సిపాల్ బి. వీరభద్రరావు, మండల విద్యాశాఖాధికారి రావెళ్ల వీరస్వామి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రావెళ్ల వీరస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధికి కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రిన్సిపాల్ బి. వీరభద్రరావు మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహకాలు ఎంతో విలువైనవని తెలిపారు. ఉచిత విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి, యూనిఫామ్‌లను అందించడం ద్వారా ప్రభుత్వం వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ విజయంతో తెలంగాణ టీడీపీలో నూతనోత్సాహం

తెలంగాణలోనూ పార్టీ బలోపేతానికి కార్యచరణ–టీడీపీ జిల్లా నాయకులు



కల్లూరు, నవంబర్ 03 : ప్రజా జ్యోతి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులు విజయం సాధించడం పై ఖమ్మం జిల్లా టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కల్లూరు లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ జిల్లా నాయకులు జాస్తి శ్రీనివాసరావు కాకర్ల రంగారావు మాట్లాడుతూ తెలంగాణ సరిహద్దులోని తిరువూరు పురపాలక సంఘం ఎన్నికల్లోనూ టీడీపీ కూటమి విజయం సాధించడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీలో సాధించిన విజయాలు పార్టీ శ్రేణులకు స్ఫూర్తినిస్తున్నాయని ఇదే స్ఫూర్తితో తెలంగాణలోనూ పార్టీని బలోపేతం చేసేందుకు కార్యచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాడుతూ ప్రజలకు చేరువై పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణలో టీడీపీని మరింత విస్తరించేందుకు స్వాతంత్ర అభ్యర్థులు పార్టీ అభిమానులు ఇతర పార్టీ నాయకులను కలుపుకొని ముందుకు సాగనున్నట్లు వెల్లడించారు తిరువూరు ఎన్నికల్లో కల్లూరు ప్రాంతానికి చెందిన టీడీపీ శ్రేణులు సైతం పాల్గొని ప్రచార నిర్వహించామని తెలిపారు ఎన్నికల విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కొమ్మినేని నాగేశ్వరరావు కట్ట గోపాలరావు వాడపల్లి రాము పతంగి హరీష్ తదితరులు పాల్గొన్నారు..

వరంగల్ - నల్గొండ - ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదులో అర్హులందరూ భాగస్వాములు కావాలి

బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిమహేందర్



పాలేరు ఆర్.సీ నవంబర్03 ప్రజా జ్యోతి వరంగల్ - నల్గొండ - ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ స్థానానికి జరగనున్న ఎన్నికల నేపథ్యంలో, అర్హులైన పట్టభద్రులందరూ పెద్దఎత్తున ముందుకు వచ్చి ఓటరు నమోదు (ఎన్రోల్మెంట్) చేసుకోవాలని కుసుమంచి మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి మహేందర్ నాయక్ పిలుపునిచ్చారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, నిరుద్యోగులు మరియు పట్టభద్రుల సమస్యలపై నిజమైన పోరాటం చేసే నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ఎమ్మెల్సీ ఎన్నికలు అత్యంత కీలకమైనవని తెలిపారు. గతంలో ఓటు ఉన్నప్పటికీ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాలని గుర్తుచేశారు. కుసుమంచి మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన గ్రాడ్యుయేట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బీజేపీ శ్రేణులు కూడా ఓటరు నమోదు కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొని అర్హులకు సహాయం చేయాలని కోరారు.

సిద్దినేని కోటయ్య పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శం...

సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్...

గూడూరుపాడులో ఘనంగా 20వ వర్ధంతి వేడుకలు..



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ, జీవితాంతం కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి కొనసాగిన సిద్దినేని కోటయ్య పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శమని సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు గ్రామంలో సిద్దినేని కోటయ్య 20వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పుచ్చకాయల సుధాకర్ మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం సిద్దినేని కోటయ్య చేసిన సేవలు, సాగించిన పోరాటాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ఎర్రజెండా అండతో ప్రజల పక్షాన నిలిచిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన అందించిన సేవలను నేటి తరం యువత గుర్తించి, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు సిద్దినేని కర్ణకుమార్, మాజీ సర్పంచ్ బండి ఉపేందర్, స్థానిక నాయకులు సిద్దినేని మంగయ్య, బోస్, బోలుకొండ వెంకటరమణ, పోటు నాగరాజు, బండి మహేష్, ఎస్. శేఖర్, డి. హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

వర్షంలోనే ఇందిరమ్మ ఇళ్ల సర్వే

నిర్వహించిన ఎల్ 1 అధికారి దామాల పుల్లయ్య



బోనకల్, నవంబర్ 3 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత సర్వేను మండల కేంద్రంలో ఎల్ 1 అధికారి దామాల పుల్లయ్య , బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి తో కలిసి మంగళవారం నిర్వహించారు. ఉదయం నుంచి వర్షం కురుస్తున్న సరే బాధ్యతాయుతంగా సర్వేను నిర్వహించారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేక ఉన్నవారిని గుర్తించి లబ్ధిదారులతో మాట్లాడి వారి దగ్గర ఉన్న స్థలం పట్టాలను పరిశీలించారు. వారి వెంట గ్రామపంచాయతీ సిబ్బంది షేక్ దస్తగిరి, నాగరాజు లు ఉన్నారు.

ఇళ్ల స్థలాల సాధనకై జేఎన్జే సొసైటీ సభ్యుల ధర్నా

పేట్ బషీరాబాద్, నిజాంపేట్ స్థలాలే ఇవ్వాలని డిమాండ్

జర్నలిస్టుల ఇళ్లస్థలాల పై జాప్యం తగదు

ప్రత్యేక జీవో ద్వారా స్థలాలు కేటాయించాలి

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఇళ్లస్థలాల కోసం పద్దెనిమిదేళ్ళుగా ఎదురు చూస్తున్న జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులు తమకు ఇకనైనా ప్రభుత్వం ఇళ్లస్థలాలిచ్చి న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం ఇందిరాపార్కు వద్ద ధర్నా చేశారు. జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ(టీమ్ జేఎన్ జే) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో సొసైటీ సభ్యులతో పాటు పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ ధర్నాలో పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం జాప్యం చేయడం సరైంది కాదని అన్నారు. 18 ఏళ్ళ క్రితం జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి పేట్ బషీరాబాద్, నిజాంపేట్ లలో కేటాయించి స్థలాలను ఆ సొసైటీ సభ్యులకు ఇవ్వకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అన్యాయమని ధ్వజమెత్తారు.జర్నలిస్టుల

ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని,అర్హులైన జర్నలిస్టులందరికీ స్థలాలు కేటాయించేలా ప్రత్యేక జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా, జర్నలిస్టులకిచ్చిన ఇళ్ల స్థలాల హామీని అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. 18 ఏళ్ల క్రితం ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు చెల్లించి ఇళ్ల స్థలాల కోసం ఇంతకాలం ఎదురుచూస్తున్న జేఎన్జే హౌసింగ్ సొసైటీ సభ్యులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిజాం పేటలో సర్వే నంబర్ 332లో 32 ఎకరాలు, పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 25/2 లో 38 ఎకరాల భూమి కేటాయించారని, ఈ భూమిని ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లడమేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అంతేకాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు హామీలిచ్చారని వారు గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు (జీవో) జారీ చేసి జేఎన్ జే సొసైటీ సభ్యులకు, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.సొసైటీ సభ్యులు రమణారావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో పాల్గొన్న సభ్యులు తమకు పేట్ బషీరాబాద్, నిజాంపేట స్థలాలనే ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేశారు.సీనియర్ పాత్రికేయులు ఎంవీఆర్ శాస్త్రి, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు,టీఆర్ ఎస్ మీడియా విభాగం అధ్యక్షుడు మహేందర్ రెడ్డి,జేఎన్ జే సొసైటీ నాయకులు అశోక్ రెడ్డి,శ్రీనివాసరావు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్,కో-కన్వీనర్లు ఎం.రవికుమార్,బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

మురసు తుఫాను నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

ఎర్రుపాలెం తాసిల్దార్ సునీత వెలసి బెత్

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' (వీబత్ఖుంబ) తీవ్ర తుఫాన్ ప్రకాశం జిల్లా ఒంగోలు సమీపంలో తీరం దాటింది. తీరం దాటిన తర్వాత ఇది క్రమంగా బలహీనపడి 'సైక్లోనిక్ స్టామ్' (తుఫాన్) గా మారింది. ప్రస్తుతానికి ఇది ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ ఈరోజు అర్ధరాత్రి కల్లా మరింత బలహీనపడి తీవ్ర వాయుగుండం (ణవవజూ ణవజూతీవంంఅశీఅ) గా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (xవీణ) వెల్లడించింది. తుఫాన్ తీరం దాటినప్పటికీ, దీని ప్రభావం తెలుగు రాష్ట్రాలపై బలంగా ఉంది. వాతావరణ శాఖ జారీ చేసిన తాజా హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణాలో ముఖ్యంగా ఖమ్మం జిల్లాకు రెడ్ ఎలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ఎర్రుపాలెం మండల తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ మండల ప్రజల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఎర్రుపాలెం పరిసర ప్రాంతాలకు ఫ్లాష్ ఫ్లడ్ (హఠాత్తుగా వచ్చే వరదలు) హెచ్చరికలు జారీ అయ్యాయి. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాము ప్రయాణమార్గాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. తుఫాను శాంతించే వరకు, వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు మీ ప్రయాణాలను వాయిదావేసుకోగలరు. ప్రజలు తప్పనిసరి అయితే



తప్పా ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మనవి చేస్తున్నాము. ఆయా గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతినిధులు మండల, గ్రామస్థాయి అధికారులు సైతం ప్రజలకు అందుబాటులో ఉండాలని, అవసరమైన చోట సహాయకచర్యలకు ముందుకురావాలని కోరుతున్నాము జీపీవోల ద్వారా గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాను. అత్యవసర పరిస్థితుల్లో రెవిన్యూశాఖాధికారులకు సమాచారం ఇవ్వాలని సునీత ఎలిజిబెత్ కోరారు

టైలర్ కోట రవికి ఫ్రెండ్స్ ఫౌండేషన్ (ఎఫ్2) సభ్యుల ఘన నివాళి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి అనారోగ్యంతో అక్టోబర్ 23న మృతి చెందిన టైలర్ కోట రవికి ఫ్రెండ్స్ ఫౌండేషన్ (ఎఫ్2) సభ్యులు ఘన నివాళులర్పించారు. నవంబర్ 3న రవి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రవి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఫ్రెండ్స్ ఫౌండేషన్ (ఎఫ్2) తరపున కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కె.వి.నరసింహా రావు, బి.శంకరాచారి, ఎం.డి. కరీముల్లా, వి.పాపారావు, బి.రామారావు, ఎస్.కె. పెంటు సాహెబ్,కె. రాము, వి.వెంకటేశ్వర్లు,సమ్మయ్య, ఎం. వీరన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన సీపీఎం నేతకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



తిరుమలాయపాలెం,ప్రజా జ్యోతి నవంబర్ 3 : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీపీఎం తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కొమ్ము శీనువాస్ ను బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. ఆయన నివాసానికి వెళ్లిన నాయకులు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరు, ప్రస్తుతం కొనసాగుతున్న చికిత్స వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శీనువాస్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉంటామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు పరస్పరం ఆప్యాయతను పంచుకోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ పరామర్శ కార్యక్రమంలో హస్నాబాద్ గ్రామ సర్పంచ్ భర్త, మండల నాయకుడు కొవ్వూరు పద్మ సత్తిరెడ్డి, మేడిదపల్లి మాజీ సర్పంచ్ భర్త బండ్ల సురేష్, మోటపూతల శ్రీను, లచ్చిరెడ్డి, సతీష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.